నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ములుగు
# జయశంకర్ భూపాలపల్లి

బుధవారం 18 అక్టోబర్ 2023 | WEDNESDAY, OCTOBER 18, 2023 | MULUGU JAYASHANKAR BHUPALPALLY | పేజీలు PAGES : 12


సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రకటనలు వెలువడిన నాటి నుంచి ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ప్రజలు సంబురాలు జరుపుకొంటున్నారు. మ్యానిఫెస్టోను స్వాగతిస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్నారు. అర్హులైన మహిళలకు గౌరవ భృతి, కేసీఆర్ బీమా, పేదలకు ఇండ్ల స్థలాలు, అసైన్డ్ భూములకు పట్టాలు, ప్రభుత్వ ఉద్యోగులకు ఓపీఎస్ అమలుపై అధ్యయన కమిటీతో పాటు పలు హామీలు జన ఆమోదం పొందుతున్నాయి. ప్రతి కుటుంబానికి మూడు నుంచి నాలుగు పథకాలతో లబ్ధి చేకూరేలా ప్రణాళికలు తయారు చేశారని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఎవరికి ఏం కావాలో తెలుసుకొని బీఆర్ఎస్ మ్యానిఫెస్టో తయారు చేశారని చర్చించుకుంటున్నారు.

- నమస్తే నెట్‌వర్క్



వెంచరామిలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి




# సంక్షేమమే ఎజెండా

## బీఆర్ఎస్ మేనిఫెస్టోకు బ్రహ్మరథం

- కేసీఆర్ బీమా, రైతు బంధు, పింఛన్లు, ఆరోగ్యశ్రీ ఇన్సూరెన్స్ పెంపు
- అర్హులైన మహిళలకు గౌరవ భృతి,
- పేదలకు ఇండ్ల స్థలాలు, అసైన్డ్ భూములపై ఆంక్షల ఎత్తివేత
- ప్రభుత్వ ఉద్యోగులకు ఓపీఎస్ అమలుపై అధ్యయన కమిటీ
- ప్రకటనలపై సబ్బండ వర్గాల హర్షాతిరేకాలు
- పథకాలపై గ్రామాల్లో చర్చించుకుంటున్న జనం

8

### కేసీఆర్ చెప్పింది చేస్తడు

రేగొండ, అక్టోబర్ 17 : మాది రేగొండ మండలం చెంచుపల్లె. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి. ప్రతిరోజూ కూలికి పోయి బతుకుతున్న. ప్రభుత్వం ఇచ్చిన రేషన్ బియ్యంతోనే తింటున్నం. పేదలందరికీ సన్న బియ్యం ఇస్తనని సీఎం కేసీఆర్ చెప్పడం సంతోషమనిపించింది. ఇంతకుముందు కూడా కొన్ని నెలలు సన్నబియ్యం ఇచ్చిండు. అప్పుడు తిన్నం. ఇప్పుడు మళ్లీ ఇత్తనని చెప్తుండు. ఆయన చేసేదే చెప్తడు. సన్నబియ్యం కొనాలంటే కిలోకు రూ.60 నుంచి రూ.70 వరకు ఉన్నాయి. గన్ని పైసలు పెట్టి కొనుక్కునే పరిస్థితి లేదు. గతంల ఏ సర్కారు ఇలాంటి పథకం తేలేదు. ఆయన గెలిస్తేనే మా లాంటి నిరుపేద కుటుంబాలు సన్న బియ్యం తినే రోజులు వస్తాయి.

- బండి సమ్మక్క, చెంచుపల్లె, రేగొండ మండలం



## ఆదరించండి.. అభివృద్ధిని కొనసాగిస్తా..

- బీఆర్ఎస్‌ది ఆచరణ యోగ్యమైన మ్యానిఫెస్టో
- కార్యకర్తలు పథకాలను ప్రచారం చేయాలి
- ఒక్క ఓటుతో ఐదేళ్లు సేవకుడిగా పనిచేశా
- ఊహించని అభివృద్ధి చేసి చూపించా.. సానుభూతితో అభివృద్ధి జరగదు
- పనిచేసే వారికే పట్టం కట్టండి : బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర
- చిట్యాల మండలంలో ఎన్నికల ప్రచారం
- 200మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక

2

## 50ఏళ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది ఏమిటి?

- ములుగు పర్యటన ముందు రాహుల్ ఆత్మ విమర్శ చేసుకోవాలి
- ప్రభుత్వ పథకాలను సీతక్క ప్రజలకు దక్కనీయలేదు
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి
- ములుగు గడ్డపై అడుగు పెట్టే హక్కు రాహుల్‌గాంధీకి లేదు
- రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి

2

## కాంగ్రెస్ హయాంలో భ్రూణ హత్యలు

### బీఆర్ఎస్‌తోనే మహిళా సంక్షేమం



బీఆర్ఎస్ మ్యానిఫెస్టో మినీ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ములుగు అభ్యర్థి నాగజ్యోతి, రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్, ధరమ్‌సింగ్, కృష్ణప్రసాద్

కాంగ్రెస్ అసమర్థ పాలనతో నాడు భ్రూణ హత్యలు నిత్యం కొనసాగాయని, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారని ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మంగళవారం జిల్లాకేంద్రంలో రెడ్కో చైర్మన్ సతీశ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ గోవింద్‌నాయక్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. మహిళా డిక్లరేషన్ పేరుతో నేడు ములుగుకు వస్తున్న కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ 50 ఏండ్ల పాలనలో ఆడబిడ్డల సంక్షేమానికి ఏం చేశారో ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. పట్టాల కోసం రైతులు ఆందోళన చేస్తే తుపాకులతో కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్‌దని గుర్తు చేశారు. ఎమ్మెల్యే సీతక్క రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఈ ప్రాంత అభివృద్ధిని మరిచారని విమర్శించారు. సాగు దారులను యజమానులను చేసింది సీఎం కేసీఆరే అన్నారు. ప్రజలను ఓట్లు అడిగే హక్కు ఒక్క బీఆర్ఎస్‌కే ఉందన్నారు.

- ములుగు, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ)

## కాంగ్రెస్‌లో టీడీపీ దుకాణం

- హస్తం పార్టీ సీనియర్లు పక్కకు
- ఒక్కొక్కరిని పక్కనబెడుతున్న పొరుగు నాయకత్వం
- ఎక్కువ స్థానాల్లో టీడీపీ మాజీలకే టిక్కెట్
- భగ్గుమంటున్న కాంగ్రెస్ నేతలు, శ్రేణులు

IV

‘ముందొచ్చిన చెవులను వెనుకొచ్చిన కొమ్ములు వెక్కిరించిన చందం’గా తయారైంది ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ దుస్థితి. దశాబ్దాలుగా ‘హస్తా’న్ని పట్టుకొని ఉన్నవారిని కాదని, నిన్నమొన్న వచ్చిన టీడీపీ మాజీ నేతలకు పెద్దపీట వేయడం కాంగ్రెస్‌లో కాకపుట్టిస్తున్నది. టీడీపీ నుంచి వచ్చిన టీ పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి జిల్లాలోని అన్ని సెగ్మెంట్లలో టీడీపీ నుంచి హస్తం పార్టీలో చేరినవారికే టికెట్లు ఇచ్చే కుట్రలు చేస్తున్నారని కాంగ్రెస్ నేతల నుంచి విమర్శలు వెల్లువెత్తున్నాయి. ‘పాత దోస్తులు’ లేనిచోట కొత్తవారికి అవకాశం ఇస్తున్నారని, సీనియర్లను పక్కనబెట్టి మొత్తంగా కాంగ్రెస్ పార్టీలోనే టీడీపీ దుకాణం పెడుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. - వరంగల్, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)